శ్రీకాత్యాయనిదేవిగా దుర్గాదేవీ

జగిత్యాలరూరల్/రాయికల్/కథలాపూర్/ధర్మపురి/సారంగాపూర్/గొల్లపల్లి: దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. బుధవారం పలుచోట్ల దుర్గామాత శ్రీకాత్యాయనిదేవీగా, మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు చేశారు. కొన్ని చోట్ల దుర్గామాతను నిమజ్జనం చేశారు.






ధర్మపురిలో చండీయాగంలో పాల్గొన్న మంత్రి, భీంరాజ్‌పల్లిలో పూజలు



భూషణరావుపేటలో దుర్గామాత నిమజ్జనోత్సవ ఊరేగింపు



రాయికల్: చండియాగంలో పాల్గొన్న భక్తులు



జగిత్యాలరూరల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మల్లాపూర్ మండలం సంగెం- శ్రీరాంపూర్‌లో..



సారంగాపూర్ బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ వేడుకలు

జగిత్యాలరూరల్/రాయికల్/వెల్గటూర్/మల్లాపూర్/ సారంగాపూర్: జగిత్యాల రూరల్ మండలంలోనిపలు గ్రామాలు,రాయికల్ సారంగాపూర్, బీర్‌పూర్, వెల్గటూర్,మల్లాపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు గ్రామ కూడళ్లలో బతుకమ్మ ఆడి కుంటలు,చెరువులు, వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.




సారంగాపూర్: తుంగూర్, వెల్గటూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రాయికల్‌లో బతుకమ్మలు తీసుకువస్తున్న మహిళలు



లండన్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, ఎన్నారైలు



బతుకమ్మ ఆడుతున్న మహిళలు




బతుకమ్మలతో వస్తున్న యువతులు



బతుకమ్మతో మహిళల సెల్ఫీ

బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామికి పొన్నచెట్టు వాహన సేవ



స్వామివారికి సేవ చేస్తున్న అర్చకులు, భక్తులు

సారంగాపూర్: బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో స్వామి వారికి బుధవారం పొన్న చెట్టు వాహనసేవ నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు.

కోరుట్ల: పట్టణంలోని అష్ట లక్ష్మీ ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామి వారు పొన్న చెట్టు వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, భక్తులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

కోరుట్ల: స్థానిక రైల్వే స్టేషన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ అఖిల పక్ష నాయకులు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు వినతి పత్రం అందించారు. పార్కింగ్, కల్లూర్ రోడ్ నుంచి దారి లేదని చెన్న విశ్వనాథం, సుతారి రాములు, భాస్కర్, చింతా భూమేశ్వర్, శంకర్ విన్నవించారు. ముందుగా ఎమ్మెల్యే దుర్గామాతకు పూజలు చేశారు.

ఎన్నికల్లో సత్తా చాటాలి

మల్యాల: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్యాక్స్ చైర్మన్లు అయిల్నేని సాగర్ రావు, బోయినపల్లి మధుసూదన్‌రావు, బద్దం తిరుపతి రెడ్డి, ఎడిపెల్లి అశోక్, శ్రీలత పాల్గొన్నారు.

ప్రజల్లో జాతీయభావం పెంపొందిస్తాం

కథలాపూర్: ప్రజల్లో జాతీయ భావం పెంచాలని ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ మహేందర్ అన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో మాట్లాడారు. సత్యాందాశ్రమ పీఠాధిపతి విశోక తీర్థస్వామి, పాల్గొన్నారు.

భవానీ స్వాములకు ముస్లిం భిక్ష

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేటకు చెందిన ఎండీ.మహబుబ్‌ఖాన్ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. బుధవారం తన ఇంటిలో భవానీ దీక్షా స్వాములకు భిక్ష పెట్టారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

జగిత్యాలటౌన్: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ అన్నారు. మినీ స్టేడియంలో ప్రీమియర్ లీగ్ ఫైనల్ పోటీలను ప్రారంభించారు. విజేతగా స్ట్రీట్ బాయ్స్ రన్నరప్‌గా దర్పన్ టీంలు నిలిచాయి. కొండా లక్ష్మణ్, యాకూబ్‌సోని, అబ్దుల్ హఫీజ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పల్లకీ సేవ ప్రారంభం

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లో హనుమాన్ దేవాలయంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంబారి వెంకటేశ్ ఆధ్వర్యంలో పల్లకీ అందించగా, మాజీమంత్రి జీవన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆయన వెంట నాయకులు అత్తినేని గంగారెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో వైద్య శిబిరం

సారంగాపూర్: స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించారు. ప్రత్యేక వైద్యనిపుణులు సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలకు చెందిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ మణిదీప్, పిల్లల వైద్యులు పూర్ణచందర్ రావు, డాక్టర్ స్వాతి, మండల వైద్యాధికారి డాక్టర్ రాధారాడ్డి, సీహెచ్‌వో కుద్దుస్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.